

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

బుధవారం 17 డిసెంబర్ 2025 5 పేజీలు




## మూడవ విడత ఎన్నికలకు

# సర్వం సిద్ధం

- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి బస్సుల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరులుతున్న ఎన్నికల సామాగ్రిని దగ్గరుండి పరిశీలించిన కలెక్టర్

- పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా బాన్సువాడ, బిచ్కుంద, జుక్కల్ మండలాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ 3వ సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికలలో భాగంగా రేపు బుధవారం 17వ తేదీన నిర్వహించే మూడవ (మిగతా 2లో)



## డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను

# సందర్శించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం సందర్శించారు. ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని అలూర్, ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావు లేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని (మిగతా 2లో)





## కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడ్డ బాధితులను

# పరామర్శించిన కేటీఆర్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల పరిధిలోని సోమార్‌పేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కురుమ పాపయ్య సోదరుడు చిరంజీవులు ట్రాక్టర్ తో ఢీ కొట్టిన ఘటనలో గాయపడి హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను మంగళవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌తో కలిసి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అధికార బలంతో సామాన్యులపై కాంగ్రెస్ ప్రభుత్వం పైశాచిక దాడులు చేస్తుందని ఆరోపించారు. ఆత్మా యత్నం ఘటన వెనక కాంగ్రెస్ (మిగతా 2లో)





# ట్రాక్టర్‌తో ఢీకొట్టి హత్యాయత్నం

- ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

- ట్రాక్టర్ స్వాధీనం, నిందితుడి అరెస్టు, రిమాండ్

- జిల్లా పోలీసులు

2లో

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



## ప్రచారం ముగిసినా

# రాజకీయ యుద్ధం..

- బాన్సువాడలో కాంగ్రెస్ అంతర్గత పోరు..

- పోచారం వర్గం.. ఏనుగు రవీంద్రరెడ్డి వర్గం ఢీ అంటే ఢీ..







**సూర్య బాన్సువాడ రూరల్**

పంచాయతీ ఎన్నికల ప్రచారానికి సోమవారంతో అధికారికంగా తెరపడినా, బాన్సువాడ నియోజ కవర్గంలో రాజకీయ వేడి మాత్రం మరింత పెరిగింది. బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ సలహా దారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్గం, బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి వర్గంకు చెందిన అభ్య ర్థులు ఎన్నికల్లో ఢీ అంటే ఢీ అనే తరహాలో ముందుకు సాగుతున్నాయి. తాము బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవడానికి తమదైన శైలిలో పావులు కదుపుతున్నారు. మంగళ వారం పోటీలో ఉన్న అభ్యర్థులు,వారి మద్దతుదారులు ఎవరికివారే ఓటర్లను కలుస్తూ చివరి క్షణం వరకూ గెలుపు కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రచారనిషేధం ఉన్నప్పటికీ, మాటల యుద్ధం మాత్రం ఎక్కడా ఆగలేదు. 2లో

# మూడవ విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

విడత ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలకు సిబ్బందితో పాటు ఎన్నికల సామాగ్రి బస్సుల ద్వారా తరలించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.ఈ సందర్భంగా ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని , ఏమైన సమస్యలు ఎదురైతే తక్షణమే ఉన్నతాధికారులకు తెలియజేయాలని అన్నారు.బాన్సువాడ నియోజకవర్గం లోని బాన్సువాడ మండలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, బిచ్కుంద మండలం, జుక్కల్ మండలాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు, సిబ్బంది తమకు ఇచ్చిన పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో చూసుకోవాలని, ఆయా గ్రామ పంచాయతీ లలోని పోలింగ్ స్టేషన్లకు చేరుకున్న తర్వాత పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును తమ వద్ద ఉంచుకోవాలన్నారు. రిజర్వ్ కౌంటర్లో ఎంతమంది అధికారులు రిపోర్టు చేసారో పరిశీలించి, అవసరమైన గ్రామ పంచాయితీలలో వారు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు.





స్పెషల్ కౌంటర్లో బ్యాలెట్ పేపర్స్ తో పాటు పోలింగ్ కు అవసరమైన వివిధ ఫారాలను, కవర్లను, ఇతర సామాగ్రిని సరిచూసుకోవాలి, పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ చేశాక రూట్ వారీగా సంబంధిత గ్రామ పంచాయతీలకు పోలింగ్ మెటీరియల్ తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సహకరిస్తారన్నారు. ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని బుధవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలకు వాహనాల్లో తరలి వెళ్లే సమయం నుంచి కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసి తిరిగి రిసెప్షన్ కేంద్రానికి వచ్చేవరకు అవసరమైన పోలీస్ బందోబస్తు నియమించినట్లు తెలిపారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, సీఈఓ చందర్ ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారం ముగిసినా రాజకీయ యుద్ధం..

**సూర్య బాన్సువాడ రూరల్**

దేశాయిపేట, ఇబ్రహీంపేట్, దుర్కి, నస్రుల్లాబాద్, బరంగేడిగి, సాంబాపూర్, హన్మాజీ పేట, బైరాపూర్, బోర్లం వంటి గ్రామపంచా యతీల్లో ఈసారి ఎన్నికలు సాధారణ స్థానిక పాలన పోరుగా కాకుం డా, కాంగ్రెస్ పార్టీలోని ఇరు వర్గాల మధ్య జరిగే ప్రతిష్ఠాత్మక సమరంగా మారాయి. బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థు లను బరిలో నిలిపినప్పటికీ, అసలు పోటీ మాత్రం కాంగ్రెస్–కాంగ్రెస్ మధ్యనే కొనసాగుతోంది. బాన్సు వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్గం తొలి, మలి విడతల పంచాయతీ ఎన్నికల్లో సాధిం చిన విజయాలను తమ రాజకీయ బలానికి నిదర్శనంగా చూపుతూ,చివరి విడతలోనూ అదే ఆధిప త్యాన్ని కొన సాగించాలని గట్టి పట్టుదలతో ఉంది.ఈ ఎన్నికల్లో మరో సారి పైచేయి సాధిస్తే నియో జకవర్గ రాజకీయా లపై తమ ఆధి పత్యం మరింతబలపడుతుందన్న అంచనాతో వ్యూహాత్మ కంగా అడుగులు వేస్తోంది.మరో వైపు నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి వర్గం కూడా ఈ ఎన్నిక లను తమ రాజ కీయ పునరాగమనానికి కీలక అవకాశంగా భావిస్తోం ది. గ్రామ స్థాయి నాయకత్వం,వ్యక్తిగత సంబంధా లు,స్థానిక అసంతృప్తిని ఆయుధంగా మార్చుకుని పోచారం వర్గానికి గట్టి సవాల్ విసురుతోంది.ఈ పోరులో వెనక్కి తగ్గేదే లేదన్న ధోరణితో ప్రచారం సాగించింది.ఇరువర్గాల మధ్య సాగుతున్న ఈ అంతర్గత పోరు కేవలం సర్పంచ్ స్థానాలకే పరిమితం కాకుండా, భవి ష్యత్ రాజకీయ సమీకరణలకు దారి చూపే స్థాయికి చేరింది.ఎవరి అభ్య ర్థులు ఎక్కువ స్థానాల్లో గెలుస్తారన్న దానికంటే, బాన్సువాడ కాంగ్రె స్లో అసలు పట్టు ఎవరిదన్న ప్రశ్నే ఇప్పుడు కేంద్ర బిందువుగా మారింది. దీనికి తోడు మద్యం డబ్బు పల్లెల్లో ఏరులై పారుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.రెండు రోజుల నుంచి మందు ప్రియులకు మద్యం సరఫరా చేస్తూనే ఉన్నారు. అధికారులు పకడ్బందీ చర్యలు చేపడుతున్నప్పటికీ, అభ్యర్థులు రహస్యంగా మద్యం డబ్బులు చేరవేస్తూనే ఉన్నారు.మద్యం,డబ్బులతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్న, పలు పంచాయతీల్లో ఓటర్ ఎవరికి ఓటు వేయాలో ఖచ్చితమైన నిర్ణయంతోఉ నట్లు సమాచా రం.ఏదేమైనప్పటికీ బుధవారం జరగనున్న పోలింగ్తో బాన్సువాడ నియోజక వర్గంలో రాజకీయ బలాబలా లు స్పష్టమయ్యే అవకాశం ఉంది.ఈ ఫలితాలు రాబో యే ఎన్నికల వ్యూహాలను కూడా ప్రభావితం చేయను న్నాయన్న చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. పంచాయతీ ఎన్నికల ఫలితాలు బాన్సువాడ రాజకీ యాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతాయా,లేక ఉన్న ఆధిపత్యాన్ని మరింత పటిష్ఠం చేస్తాయా అన్నది వేచి చూడాల్సిందే.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని ఆర్ఓలకు సూచించారు. కాగా, ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ కలెక్టర్ తో కలిసి అలూర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించారు. అలాగే, నందిపేట, డొంకేశ్వర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సైతం సందర్శించి పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరును పరిశీలించారు. వీరి వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడ్డ బాధితులను పరామర్శించిన కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

అండ దండాలు ఉన్నాయి అన్నారు. బహిరంగంగా అమానుష దాడి జరిగినా కూడా పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరైనది కాదన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తితో పాటు అతని వెనుక ఉన్న అందరిపై కేసులు నమోదు చేసి సామాన్యులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఎల్లారెడ్డి నియోజక వర్గ నాయకులు ఉన్నారు.

## ట్రాక్టర్‌తో ఢీకొట్టి హత్యాయత్నం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం సోమార్ పేట్ గ్రామంలో పంచాయతీ ఎన్నికల అనంతరం చోటుచేసుకున్న ఘటనపై ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఎన్నికల్లో ఓడిన అభ్యర్థి బిట్ల బాలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిన్నతేదీ 15, డిసెంబర్2025 నాడున హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ప్రత్యర్థి వర్గానికి చెందిన కురుమ చిరంజీవి ట్రాక్టర్‌తో పిర్యాది అతనితోపాటు అక్కడ ఉన్న వ్యక్తులపైకి తీసుక వచ్చి హత్యాయత్నానికి ప్రయ త్నించగ గంజి భారతి, బండమీద బాలమణులకు తీవ్ర గాయాలు కాగా, పద్మ సత్తవ్వ, తోట శారద, గంజి అద్విత్ ల తో పాటు పిర్యాది గాయ పడ్డారు. ఈ ఘటనపై ఎల్లారెడ్డి పియస్ లో కేసు నం. 234/2025 కింద BNS సెక్షన్లు 109, 351(2) r/w 3(5) ప్రకారం కేసు నమోదు చేసి నిందితుడు యగు కురుమ చిరంజీవిని తేదీ:15 డిసెంబర్.225 నాడు అరెస్టు చేసి అదే రోజున రిమాండ్ కు తరలి ంచడం జరిగింది. అదేవిధముగా హత్యాయత్నానికి ఉపయోగించిన ట్రాక్టర్‌ను కూడా సీజ్ చేయడం జరిగిందని జిల్లా పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.



## బాధితులను పరిమర్శించిన ఎమ్మెల్యే మదన్మోహన్.

### - తప్పు చేస్తే ఎంతటి వారైనా శిక్ష అనుభవించాల్సిందే: - ఎమ్మెల్యే మదన్ మోహన్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలం లోని సోమార్పేట్ గ్రామంలో దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాద ఘటనలో గాయపడిన గంజి భారతి (హైదరాబాద్ యశోద ఆసుపత్రి) బండమీది బాలమణి (వెల్లన్స్ హాస్పిటల్) చికిత్స పొందున్న వారిని స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం అందజేసి, వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు.ఎమ్మెల్యే మదన్మోహన్ , ఆసుపత్రులలోని వైద్యులతో మాట్లాడి, గాయపడిన వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులపై సమాచారం తెలుసుకు న్నారు. బాధితుల ప్రాణాలను కాపాడేందుకు ఖర్చుకు వెనకాడకుండా అత్యుత్తమ చికిత్స అందించాలనీ, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వైద్య సేవలు అందించాలని వైద్యులను ఎమ్మెల్యే మదన్మోహన్ కోరారు., బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే , ఈ కష్ట సమయంలో తాము పూర్తిగా వారి పక్షాన ఉన్నామని, అవసరమైన అన్ని విధాల సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ"ఎల్లారెడ్డి మండలం సోమార్పేట్ గ్రామంలో జరిగిన ఈ ప్రమాద ఘటన అత్యంత దురదృష్టకరం, హృదయ విదారకం. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు" అని తెలిపారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ, డీఎస్పీ గారులతో మాట్లాడి సంపూర్ణ విచారణ చేపట్టాలని ఆదేశించామని, ఈ సంఘటనకు సంబంధించి ఒకరిని రిమాండ్‌కు తరలించినట్లు కూడా వెల్లడించారు.ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకుని సాధారణ జీవితం గడపాలని మనస్ఫూర్తిగా భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు

## మండలంలో పెద్దపులి సంచారం

### - భయాందోళనలో మండల వాసులు - కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న పెద్దపులి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ శివారులో డబుల్ బెడ్ రూమ్ ల వద్ద ఉన్న పశువుల కొట్టంపై మంగళవారం తెల్లవారు జామున గ్రామానికి చెందిన ఆకుతోట రామచంద్రంకు సంబంధించిన ఆవును పెద్దపులి దాడి చేసి కొరికి చంపేయడంతో గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు ఘటన స్థలానికి చేరుకొని పెద్దపులికి సంబంధించిన కాళ్ళ వేలి ముద్రలను సేకరించి పెద్దపులిగా నిర్ధారించారు. ఈ సందర్భంగా డివిజినల్ ఫారెస్ట్ అధికారి రామకృష్ణ, ఫారెస్ట్ రేంజ్ అధికారి రమేష్ ఫారెస్ట్ సిబ్బంది బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున నష్టపరిహారం చెల్లిస్తామని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాధిత కుటుంబానికి సర్పంచ్ కోడూరి సాయ గౌడ్, అటవీ శాఖ అధికారులు తక్షణ సహాయం కింద ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ పెద్దపులి గత వారం రోజుల నుండి అదిలాబాద్ జిల్లా నుండి నియోజకవర్గంలో సంచరిస్తున్నట్లు, పెద్దపులిని చూస్తే మనిషికి ఎంత భయము ఉంటుందో, మనిషిని చూస్తే కూడా పెద్దపులికి అంత భయం ఉంటుందని, ఎవరు ఆందోళన చెందకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. పెద్దపులిని పట్టుకునేందుకు అటవీ శాఖ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేసిందని, త్వరలోనే పెద్దపులిని పట్టుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కాగా పెద్దపులి బిక్కనూర్, బిబిపేట్, దోమకొండ మండలాలలో సంజరిస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఫిర్యాదు చేస్తుండడంతో అటవీ శాఖ సిబ్బంది అప్రమత్తమయ్యారు. పెద్దపులి ఎప్పుడు ఒకే చోట ఉండదని అటవీ ప్రాంతంలో సంచరిస్తూ ఉంటుందని అధికారులు తెలిపారు. ఏది ఏమైనా మండలంలో పెద్దపులి సంచరించడంతో మండలవాసులు ఆందోళన చెందుతున్నారు. పశువులను కాపాడుకునేందుకు కొట్టాల నుండి తీసుకువచ్చి గ్రామాలలో ఉంచుతున్నారు. ఏది ఏమైనా పెద్దపులి సంచారం ఆయా గ్రామాలలో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. అటవీశాఖ అధికారులు పెద్దపులిని పట్టుకునేందుకు నిరంతరం శ్రమిస్తున్నారు.

# ఇచ్చిన వాగ్దానాలను దశలవారీగా అమలు చేస్తున్నాం

**సూర్య వేల్పూర్**

ఈరోజు వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పత్రికా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుంచి దశలవారీగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఒకొక్కటిగా నెరవేరుస్తుందనీ అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఇంటి కరెంట్ బిల్లు 200యూనిట్స్ వరకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందనీ, అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు అందజేశా మన్నారు. అని మరియు సన్న బియ్యం ఇవ్వడం కాంగ్రెస్ ఘనత



అని చెప్పుకొ చ్చారు.అర్హత కలిగిన వారికి దశలవారీగా ఇప్పటికీ రెండు విడతల్లో ఇంది రమ్మ ఇల్లు ఇవ్వడం రాబోయే రోజుల్లో ఇంకా ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ, రైతులకు రెండు లక్షల రూపా యల లోపు ఉన్న రుణాలన్నీ మాఫీ చేయడం జరిగిందనీ మిగతావి కూడా చేయడానికి ప్రభు త్వం సిద్ధంగా ఉంది, వడ్ల కు 500 బోనస్, ఇంకా దశలవారీగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఒక్కొ క్క హామీని అమలు చేస్తూ ముందు కు వెళ్తామని ఈ సందర్భంగ తెలియ జేశారు. సందర్భంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో జరు గుతున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బల పరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.

## చుక్కాపూర్లో సుదర్శన నరసింహ హెూమం

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ గ్రామ అటవీ ప్రాంతంలో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో స్వాతి నక్షత్రం సందర్భంగా మంగళ వారం సుదర్శన నరసింహ హెూమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించా రు. ఈ హెూమంలో కామారెడ్డి, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, హైదరాబాద్ జిల్లాల నుంచి వచ్చిన సుమారు 16 జంటలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి, ఈవో, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు స్వామివారి కృపకు కృతజ్ఞతలు తెలిపారు.

## కన్నుల పండుగగా మల్లన్న జాతర...

- మల్లన్న కళ్యాణోత్సవ సందర్భంగా భారీ ఎత్తున ఎడ్లబండ్ల ఊరేగింపు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు ,పట్టణ ప్రజలు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం ఉత్సవ సంద ర్భంగా భారీ ఎత్తున ప్రజలు భక్తులు మధ్య న ఎడ్లబండ్ల ఊరేగింపు బ్రహ్మాండంగా కొనసాగింది ఈ కార్యక్రమంలో దేవునిపల్లి గ్రామంలోని ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు వీడీసీ సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొని ఎడ్లబండ్ల ఊరేగింపును విజయవంతం చేశారు , ఈ కార్యక్రమంలో... మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్ మాజీ వార్డు సభ్యులు వీడిసి అధ్యక్షులు, సభ్యులు అధిక సంఖ్యలో ప్రజలు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి దేవుని తీర్థప్రసాలు తీసుకొని ఎడ్లబండ్ల ఊరేగింపు, మల్లన్న జాతర వీక్షించి ఆనందంలో భక్తులు మునిగిపోయారు.

## ఘనంగా పటేల్ జయంతి ఉత్సవాలు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో గల ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరిం చుకొని సర్దార్ వల్లభాయ్ పటేల్ సిండికేట్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభా య్ పటేల్ కు పూలమాల లతో ఘనంగా నివాళులు అర్పిం చారు.ఈ కార్యక్రమంలో నిట్టు శంకర్ రావు గారు మాట్లాడుతూ పటేల్ గారు తెలం గాణ రజాకార్ల పాలన సమయంలో కేంద్ర హెూమ్ మంత్రిగా కీలకంగా వ్యవహరించారని అలాంటి వారిని స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కుసుమ సిద్దిరాములు, మార్కంటి స్వామి బీజేపీ పట్టణ సెక్రటరీ కానకుంట గోవర్ధన్ నిట్టూ రాజు నిట్టు మురళి గుడెలి రాజశేఖర్ కోల భరత్ ఇస్రోజీవాడి భాస్కర్ రావు నిట్టూ రాజశేఖర్ చిన్నోళ్ల రఠిల్ కుమార్ బీజేపీ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు కంటలే రజనీకాంత్ వడ్ల రాజేష్ నిట్టూ కిశోర్ పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం జానకంపేట సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొలిపాక సంతోష్ రెడ్డి మరియు వార్డ్ మెంబర్లు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధి కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ మెంబర్లు సౌడ రాకేష్, ఎడ్ల ఓ, తలారి గంగాధర్, వేణు, టిఆర్ఎస్ నాయకులు సౌడ రమేష్, కొలిప్యాక శ్రీనివాస్ ,సత్యం, డైరెక్టర్ శేఖర్ రెడ్డి, శోభన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నారై బల్ల ఆంజనేయులను కలిసిన రాజంపేట సర్పంచ్

**సూర్య రాజంపేట**



రాజంపేట గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ మంగళవారం గ్రామానికి చెందిన ఎన్నారై బల్ల ఆంజనేయుల (అనిల్ )ను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తనతో పాటు ప్రవాస భారతీయులు కూడా సహకరించాలని సర్పంచ్ కోరారు. గ్రామానికి అవస రమైన మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత తదితర రంగా ల్లో సేవలందించేందుకు ఎన్నారైలు ముందుకు రావాలనివిజ్ఞప్తి చేశారు. సర్పం చ్ మాట్లాడుతూ, రాజంపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఇందుకోసం గ్రామానికి చెందిన ప్రతి ఒక్కరి సహకా రం అవసరమని, ముఖ్యంగా విదేశాల్లో స్థిరపడిన ఎన్నారైలు గ్రామాభివృద్ధి లో భాగస్వాములు కావాలని కోరారు. వారి అనుభవం, ఆర్థిక సహాయం గ్రామ పురోగతికి ఎంతో దోహదపడుతుందని దీనికి స్పందించిన ఎన్నారై బల్ల ఆంజనేయులు మాట్లాడుతూ, తన జన్మభూమి అయిన రాజం పేట అభివృద్ధికి తప్పకుండా తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామానికి అవసరమైన పనులపై సర్పంచ్తో నిరంతరం సంప్రదిం పులు కొనసాగిస్తానని, సాధ్యమైన అన్ని విధాలుగా సహకరిస్తానని తెలిపారు.

## 20న సర్పంచ్ గా ప్రమాణస్వీకార బాధ్యతలు చేపట్టే కార్యక్రమానికి హాజరు కావాలి

**సూర్య కామారెడ్డి / దోమకొండ**



కామారెడ్డి జిల్లాలోని దోమకొండ మండల కేంద్రమైన దోమకొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఐరనీ నరసయ్య ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన దోమకొండ సర్పంచ్ ఐరేణి నరసయ్య దోమకొండలో ఈనెల 20న సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేయుచున్న సందర్భంగా అట్టి ప్రమాణ స్వీకారానికి హాజరుకావాలని కోరుతూ మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి, రాష్ట్ర నాయకులు ఇలియాస్ కి పుష్పగుచ్ఛం అందజేసి విన్నవించారు. దోమకొండ గడికోట వారసులు కామినేని శోభన, అనిల్ కుమార్ కి,మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు ప్రమాణ శ్రీకారోత్సవ కార్యక్రమానికి హాజరవుతామని తెలిపినట్లు ఐరేని నర్సయ్య చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, బత్తిని సిద్ధ రాములు, బుర్రి లింగం, తదితరులు పాల్గొన్నారు.





## చలి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**సూర్య వేల్పూర్**



ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున వృద్ధులు పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని వేల్పూర్ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ వీణ తెలిపారు. చిన్న పిల్లలను వృద్ధులను సూర్య రష్మీ వచ్చేవరకు బయటకు రాకుండా కాపాడుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని అన్నారు. పిల్లలకు స్వెటర్లు టోపీలు సాక్సులు తొడిగించి వెచ్చని ప్రదేశంలో ఉంచాలని తెలిపారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున నిమోనియా వచ్చే అవకాశం ఉందని అటువంటి లక్షణాలు కనిపిస్తే వేల్పూర్ ఆరోగ్య కేంద్రానికి వచ్చినట్లయితే మందులను అందజేస్తామని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్లను మంగళవారం ఎంపీడీవో నరేష్ పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆయన లబ్దిదారు లతో మాట్లాడి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ఆర్సిసి లెవెల్ రావడంతో లబ్ధిదారున్ని అభినందించి ఇంటి పనులు త్వరగా పూర్తి చేసుకోని బిల్లులు పొందాలని వారికి సూచించారు. వీరి వెంట ఈవో శ్రావణ్ కుమార్,ఇందిరమ్మ లబ్దిదారుడు నవీద్, గ్రామ స్థులు ఫయాజ్ తదితరులు ఉన్నారు.

## అనాధగా.... గాంధీనగర్ కు చెందిన వృద్ధురాలు మృతి

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కు చెందిన వృద్ధురాలు బాంబే క్లాత్ హౌస్ రోడ్డు వద్ద గవర్నమెంట్ హాస్పిటల్ నార్త్ గేట్ పక్కన పడి ఉండగా ఆసుపత్రి లోపలికి తీసుకువచ్చి డాక్టర్ గారికి చూపించగా డాక్టర్ గారు చూసి చనిపోయిందని ECG తీసినిర్ధారణ చేసినాడు , ఈమె వయసు అందాజ 55 నుండి 65 సంవత్సరాలు కలిగి ఉంటుంది ఈమె వద్ద ఉన్న కవర్ను పరిశీలించి చూడగా అందులో ఒక ఆధార్ కార్డు ఉంది.

## ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**సూర్య వేల్పూర్**

నేడు జరగబోయే స్థానిక ఎన్నికల నిర్వహణకు నిర్వాహనకు సర్వం సిద్ధమైనట్టు మండల అభివృద్ధి అధికారి బాల్ కిషన్ తెలిపారు. మంగళవారం సాయంత్రానికి ఎన్నికల డ్యూటీ పడ్డవారు సామాగ్రితో సహా పోలింగ్ కేంద్రాలకు వెళ్లినట్టు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆయన తెలిపారు.

# మూడో విడత పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**- సామగ్రి పంపిణీ కేంద్రం పరిశీలించిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**సూర్య బాన్సువాడరూరల్**

మూడో విడత పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పార దర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.మంగళవారం బాన్సువాడలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలిం చారు.ఎన్నికల సిబ్బందికి అందజేసే బ్యాలెట్ బాక్సులు, ఓటింగ్‌కు అవసరమైన పత్రాలు, ముద్రలు, ఇతర సామగ్రిని ఎలాంటి లోటుపాట్లు లేకుండా, గందర గోళానికి తావు లేకుండా పక్కాగా అందించాలని



అధికారులను ఆదే శించారు. ప్రతి పోలింగ్ బృందం తమకు అందిన సామగ్రిని ముందుగానే సరిచూసుకుని నిర్ధారిం చుకోవాలని సూచించారు.పోలింగ్ నిర్వహణలో ఎలాంటి చిన్న సమస్య తలెత్తినా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆర్వోలకు కలెక్టర్ స్పష్టంగా సూచించారు. పోలింగ్ స్టేషన్లలో భద్రత, మౌలిక వసతులు, సిబ్బంది సమన్వయం వంటి అంశాలపై ఇప్పటికే పూర్తి స్థాయి మార్గదర్శకాలు జారీ చేశామని తెలిపారు.ఈ తనిఖీ సందర్భంగా బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కూడా కలెక్టర్ వెంట పాల్గొని ఏర్పా ట్లను పర్య వేక్షించారు. మూడో విడత ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా జరిగేలా అధికారులు సమన్వ యంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

## పన్నులు కడితేనే వేగంగా అభివృద్ధి

**-ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**

**సూర్య బోధన్**




ప్రజలు సకాలంలో పన్నులు చెల్లిస్తేనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. బోధన్ మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన 15 చెత్త సేకరించే ఆటోలను ఆయన మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రతిఇంటికి చెత్త సేకరించే ప్రణాళికతో అధికారులు ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ప్రజలు సైతం పన్నులు సకాలంలో చెల్లిస్తే అభివృద్ధి పనులు వేగవంతమవుతాయని పేర్కొన్నారు. వందశాతం పన్నులు వసూలు చేయాలని మున్సిపల్ సిబ్బందిని సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్, బోధన్ మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ ఎల్లయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాషా పాల్గొన్నారు.

## పశువుల కాపరి పై దాడి చేసిన చిరుత పులి

**సూర్య మోపాల్**



మోపాల్ మండల్ ఎల్లమ్మ కుంట అటవీ ప్రాంతంలో పశువుల కాపరి అశోక్ పై చిరుత దాడి చేసి గాయపరిసింది.మాజీ ఎం పీపీ యాదగిరికి చెందిన పశువులను కాస్తున్న అశోక్ అడవిలోకి వెళ్ళినప్పుడు చిరుత దాడికి గురయ్యాడు. ఈ ఘటనలో అశోక్ తీవ్రంగా గాయ పడి ఇంటికి చేరుకున్నాడు. గతంలో కూడ చిరుత పశువులపై దాడి చేసి చంపేసినట్లు పశువుల యజమాని యాదగిరి తెలిపారు. ఈ విషయంపై అటవీ అధికారులకు సమాచారం అందించినట్లు ఈ ప్రాంతంలో చిరుత చంచారం ఉందని ఆయన పెర్కన్నారు.

## నూతన సర్పంచ్‌లకు శాలువాతో సన్మానం చేసిన

**- మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ**

**సూర్య ఎల్లారెడ్డి**



రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజల విశ్వాసంతో గెలుపొందిన గ్రామ ప్రథమ పౌరులకు ఘన సన్మానం జరిగింది. ఎల్లారెడ్డి మండలం లోని బిక్కనూరు గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్‌గా విజయం సాధించిన చాకలి సాయిలును, తిమ్మాపూర్ గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ ప్రకాష్ నాయక్ ను ఎల్లారెడ్డి పట్టణంలోని మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ా% గ్రామాల భవిష్యత్తు నూతన నాయకత్వం చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుకు న్యాయం చేస్తూ పారదర్శక పాలన, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మామిడి రవీందర్, నర్సింలు, సంజీవరెడ్డి, మ్యాతరి అమృత రావు, అరికెల భూమయ్య తదితరులు పాల్గొని నూతన సర్పంచ్‌లను అభినందించారు.

## స్లిప్పులు పంచకపోవడంతో ఓటర్లు పరేషాన్

**సూర్య.బీర్కూర్.**

స్థానిక ఎన్నికలకు సంబంధించి ఓటర్లు స్లిప్పులు గ్రామపంచాయతీ సిబ్బంది పంపిణీ చేయకపోవడంతో ఓటర్ స్లిప్పు రాకపోవడంతో అయోమయానికి గురి అవుతున్నారని స్థానికులు తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బంది కి ముందు చూపు లేకపోవడంతో అయోమయ పరిస్థితి కారణమని ప్రజలు తెలుపుతున్నారు. హడావిడిగా రెండు మూడు బుతులకు పంచి మిగతా ఓటర్ స్లిప్పులు పంచడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి ఓటర్లకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతయిన ఉందని స్థానికులు తెలిపారు.

## ఎమ్మెల్యే ని కలిసిన సర్పంచ్

**సూర్య బీబీపేట్**



మండలం లోని తుజల్ పూర్ గ్రామ లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ మంగళవారం నాడు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కలిశారు. అనంతరం అయన చేసిన సేవలు గుడి నిర్మాణం మరియు గ్రామానికి పలు అభివృద్ధి పనులకు గ్రామ ప్రజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కొత్తగా ఎన్నికైన పాలకవర్గం ను సన్మానించడం జరిగింది. తను సానుకూలంగా స్పందించి తన సొంత గ్రామం అయినటువంటి తుజాల్పూర్ కి వైకుంఠం రథం మరియు ఫీజ్జర్ తన తండ్రి పేరు మీద ఇప్పిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ జవాన్ ఆకస్మిక మృతి

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మున్సిపల్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ జవాన్ గా పని చేస్తున్న గుర్రపు రాజన్న ( 55 ) ఆకస్మికంగా మృతి చెందారు. నిత్యం మాదిరిగానే ఉదయం డ్యూటీ కి వచ్చిన ఉద్యోగి చాతిలో నొప్పిగా ఉందని తోటి ఉద్యోగులకు చెప్పి ఇంటికి వెళ్ళాడు. ఇంటికి వెళ్లిన అతను ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది. జవాన్ మృతి చెందిన విషయం సమాచారం అందుకున్న మున్సిపల్ ఉద్యోగులు అతని ఇంటికి చేరుకున్నారు. రాజన్న మృతదేహానికి నివాళులు అర్పించారు. భీమ్‌గల్ మున్సిపల్ తరపున కమీషనర్ గోపు గంగాధర్ రూ 10 వేయిలు, ఉద్యోగుల యూనియన్ తరపున రూ 5 వేయిలు అంత్యక్రియల కొరకు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల సంఘం మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు సున్నపు ఓంకార్ మాట్లాడుతూ.. చనిపోయిన ఉద్యోగి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, అతని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. 2001 నుండి గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్యాలయం లో జవాన్ గా పనిచేసిన రాజన్న మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. మృతి వార్త కార్మికులకు తీవ్ర బాధను మిగిల్చిందని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు కార్మికులు అండగా ఉంటారని పేర్కొన్నారు. జవాన్ రాజన్న మృతి పట్ల పట్టణంలో తను చేసిన సేవలు గుర్తుచేసుకుంటూ పలువురు సంతాపం తెలిపారు.

## చలి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**సూర్య వేల్పూర్**

ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున వృద్ధులు పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని వేల్పూర్ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ వీణ తెలిపారు. చిన్న పిల్లలను వృద్ధులను సూర్య రష్మీ వచ్చేవరకు బయటకు రాకుండా కాపాడుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని అన్నారు. పిల్లలకు స్వెటర్సు టోపీలు సాక్సులు తొడిగించి వెచ్చని ప్రదేశంలో ఉంచాలని తెలిపారు.

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన జంగం మహేశ్వరి (30) అనే వివాహిత మంగళవారం తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు,గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సీఏ గా విధులు నిర్వహిస్తున్న మహేశ్వరి మధ్యాహ్నం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై ఆంజనేయులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కాగా మహేశ్వరి గత కొంతకాలంగా మెడ నొప్పితో బాధపడుతూ, ఇటీవల నూతన ఇంటిని కొనుగోలు చేసినట్లు, ఇట్టి విషయంలో కొన్ని అప్పులు కాగా క్షణికావేశంలో ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మృతురాలికి భర్త శ్రీకాంత్, ఇద్దరూ పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## విద్యుత్ షాక్ తో ఒకరు మృతి

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ ఎక్స్ రోడ్డు వద్ద పెట్రోల్ బంకులో పనిచేసే పార్ది అప్పి హంబి55 సంవత్సరాలు గల మహిళ కరెంట్ షాక్ తో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఆమె భీంగల్ సంతోష్ నగర్ తండాకు చెందినదిగా తెలిపారు. పెట్రోల్ బంకు వద్ద పరిసరాల పరిశుభ్రత చేయడానికి ఆమెను పనిలో పెట్టుకున్నట్లుగా తెలిసింది. ఆమె పనిలో భాగంగా పెట్రోల్ బంకు వెనుకాలకు వెళ్లే సమయంలో విద్యుత్తిగా కాలికి చుట్టుకోవడంతో మరణించి నట్లు తెలిపారు. ఆమెకు ఇద్దరు కుమారులు చిన్న కుమారుడు దగ్గర ప్రస్తుతం ఉన్నట్లుగా సమాచారం. భర్త గతంలోని మరణించినట్లు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలిపారు.

## ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**సూర్య వేల్పూర్**

నేడు జరగబోయే స్థానిక ఎన్నికల నిర్వహణకు నిర్వాహనకు సర్వం సిద్ధమైనట్టు మండల అభివృద్ధి అధికారి బాల్ కిషన్ తెలిపారు.

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు – పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

- 812 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో ఐదు అంచెల భద్రత ఏర్పాటు
- 3 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 08 స్ట్రైకింగ్ ఫోర్స్, 37 రూట్ మొబైల్ పార్టీలు, 25 ఎఫ్ఎస్టీ బృందాలు, 05 ఎస్ఎస్టీ బృందాలు
- 10 క్రిటికల్, 9 సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు
-ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినుయోగించు కోవాలి
- సెక్షన్ 163 యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు బాన్స్ వాడ, నస్రుల్లాబాద్, బీర్కూర్, మద్నూర్, డోంగ్లీ, బిచ్కుంద, జుక్కల్, పెద్ద కోడపగల్ మండలాలలో జరగనున్న సందర్భ ంగా, ఎన్నికలు పూర్తిగా శాంతియు తంగా, నిష్పక్షపాతంగా పోలింగ్ ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా జిల్లా పోలీసు శాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ. రాజేష్ చంద్ర తెలిపారు.ఈ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఐదు అంచెల భద్రతా వ్యవస్థలో మొత్తం 812 మంది పోలీసు అధికారులు సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 02 అంతర్రాష్ట్ర చెక్పోస్టులు, 03 అంతర్జిల్లా చెక్పోస్టులు, 25 FST బృందాలు, 05 SST బృందాల ద్వారా నిరంతర వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తుతో పాటు, అదనంగా 37 రూట్ మొబైల్ పార్టీలు, 08 స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు, 03 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు మోహరించామని తెలిపారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలోని 10 క్రిటికల్ మరియు 9 సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో



ఎలాంటి ప్రచారం, అడ్డంకులు, ఉద్రేకం లేదా ప్రలోభాలు సృష్టించడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ఓటర్లు పోలింగ్ కేంద్రంలోనికి ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు కార్డు మాత్రమే తీసుకురావాలని సూచించారు. అలాగే 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇంక్ బాటిల్స్, ఇంక్ పెన్స్, అగ్గిపెట్టెలు, వాటర్ బాటిళ్లు, కత్తులు తీసుకురావడం నిషేధమన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలింగ్ కేంద్రాల వద్ద 163 BNSS (144 సెక్షన్) అమల్లో ఉంటుందని తెలిపారు.అక్రమ మద్యం రవాణా, నిల్వ, విక్రయాలు, అలాగే డబ్బు, మద్యం లేదా ఇతర ప్రలోభాల పంపిణీకి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికలలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నించినా, సోషల్ మీడియాలో తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారాలు చేసినా సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సోషల్ మీడియాపై నిరంతర నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు. సెక్షన్ 163 BNSS అమలులో ఉన్న నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీలు, బాణసంచా, డీజేలకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేస్తూ, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారని ఎస్పీ తెలిపారు. అక్రమ కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తూ రూ.8,52,170 విలువైన 1054.54 లీటర్ల మద్యం, రూ.4,50,250 విలువైన 1.635 కిలోల గంజాయి మరియు 43 గంజా మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నేర చరిత్ర కలిగిన 211 మందిపై బైండోవర్, ఎన్నికల నియమావళి పరిదికి మించి తీసుకెళ్తున్న రూ.10,89,000 నగదును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అలాగే ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి మొత్తం 18 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు.

# మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల కోసం పటిష్టమైన బందోబస్తు చర్యలు

**- శాంతియుత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు 1100 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు - పోలీస్ కమిషనర్ వెల్లడి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, శాంతియుత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు అన్ని రకాల పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. మూడవ విడత నఆర్మూర్ డివిజన్ పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికలు గలవు. ఇట్టి సబ్ డివిజన్ పరిధిలో 12 మండలాలలో 148 గ్రామపంచాయతీలు , 1496 పోలింగ్ స్టేషన్ లలో , 3,26,029 మంది ఓటర్లు గలరు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ శాఖ పరంగా ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది ఇందుకుగాను సబ్ డివిజన్ పరిధిలోని ఎన్నికలు నిర్వహించే ప్రాంతాలలో మూడు చెక్ పోస్ట్ లను ( పోతంగల్ , సాలూర , ఖండ్గావ్ ) ఏర్పాటు చేసి నిర్విరామముగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24 / 7 వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. 60 సమస్యత్మక ప్రాంతాలలో



పటిష్ట మైన నిఘా వ్యవస్థ ఏర్పాట్లు చేయడం జరిగింది. 24 ఎఫ్.ఎస్.టీ టీమ్స్ , 4 ఎస్. ఎస్. టీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. లిక్కర్ మొత్తం 6 కేసుల లో 100.24 లీటర్లు సీజ్ చేయడం జరిగింది, వాటి విలువ దాదాపు 77,447/- గలదు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో బైండోవర్ లు మొత్తము 194 మందిని సంబంధిత తహసీల్దారుల ముందు హాజరు పరిచి బైండోవర్ చేయడం జరిగింది. ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఈ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమా నియమావళిని ఉల్లంఘించినటువంటి వారిపై 2 కేసు నమోదు చేయడం జరిగింది . కమర్ పల్లి , నందిపేట్ పోలీస్ స్టేషన్లలో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆర్మూర్ సబ్ డివిజన్ పరిధిలోని మొత్తం 18 మంది వద్ద గన్ లైసెన్లు కలిగినటువంటి వారిని డిపాజిట్ చేయమని తెలియజేయగా 11 డిపాజిట్ చేయడం జరిగింది. మిగతా 7 గన్ లైసెన్సులు బ్యాంకుకు సంబంధించినది గలవు.ఎవ్వరు కూడా ఎలాంటి అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించరాదు, ఎవరైనా అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించి నట్లయితే వారిపై 163 బి.ఎన్.ఎస్.ఎస్,. చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుంది.మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా ర్యాలీలు నిర్వహించిన ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని టానాకలన్ గ్రామంలో ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు ఎక్కడ ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు జాగ్రత్తగా పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 1100 మందిని సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

## చలి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**సూర్య వేల్పూర్**

ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున వృద్ధులు పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని వేల్పూర్ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ వీణ తెలిపారు. చిన్న పిల్లలను వృద్ధులను సూర్య రష్మీ వచ్చేవరకు బయటకు రాకుండా కాపాడుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని అన్నారు. పిల్లలకు స్వెటర్సు టోపీలు సాక్సులు తొడిగించి వెచ్చని ప్రదేశంలో ఉంచాలని తెలిపారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున నిమోనియా వచ్చే అవకాశం ఉందని అటువంటి లక్షణాలు కనిపిస్తే వేల్పూర్ ఆరోగ్య కేంద్రానికి వచ్చినట్లయితే మందులను అందజేస్తామని తెలిపారు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం జానకంపేట సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొలిపాక సంతోష్ రెడ్డి మరియు వార్డ్ మెంబర్లు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధి కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ మెంబర్లు సౌడ రాకేష్, ఎడ్ల ఓ, తలారి గంగాధర్, వేణు, టిఆర్ఎస్ నాయకులు సౌడ రమేష్, కొలిప్యాక శ్రీనివాస్ ,సత్యం, డైరెక్టర్ శేఖర్ రెడ్డి, శోభన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు నిషేధాజ్ఞలు అమలు

**- జిల్లా కలెక్టర్ఆశీష్ సంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గ్రామ పంచాయతీలకు జరుగుతున్న 2వ సాధారణ ఎన్నికల 3వ దశ సందర్భంగా ప్రజా శాంతి, శాంతి భద్రతలు కాపాడేందుకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (BNSS) సెక్షన్ 163 కింద కామారెడ్డి జిల్లాలో నిషేధాజ్ఞలు విధించబడినట్లు జిల్లా కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిషేధాజ్ఞల వివరాలు అమలు ప్రాంతం కామారెడ్డి జిల్లా పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రాంతా ల డిసెంబర్ 15.2025 సాయంత్రం 5:00 గంటల నుండి 18 డిసెంబర్.2025 ఉదయం 10:00 గంటల వరకులేదా ఓట్ల లెక్కింపు పూర్తై, ఎన్నికల సామగ్రి సురక్షితంగా నిల్వ చేసే వరకు ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాం తంగా, న్యాయంగా సాగేందుకు ప్రజా శాంతి భద్రతలను పరిరక్షించడం., జిల్లా పరిధిలోని అన్ని పౌరులు, సంస్థలు నిషేధాజ్ఞలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా పోలీసు శాఖ నిషేధాజ్ఞల అమలును పర్యవేక్షించడం జరుగుతుందని, నిషేధాజ్ఞల ఉల్లంఘన పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

## మూడవ విడత పోలింగ్ వివరాలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:22**

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్లోని ఆలూర్, ఆర్మూర్, బాల్కొండ, భీమ్గల్, డొంకేశ్వర్, కమ్మర్పల్లి, మెండోరా, మోర్తాడ్, ముప్కాల్, నందిపేట్, వేల్పూర్, ఏర్గట్ల మండలాల పరిధిలో గల గ్రామాలలో...

**పోలింగ్ తేదీ : 17.12.2025**

**సమయం : ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు**

మొత్తం సర్పంచ్ స్థానాలు : 165
ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ స్థానాలు : 19
ఎన్నికలు జరుగనున్న సర్పంచ్ స్థానాలు : 146
పోటీలో ఉన్న అభ్యర్థులు : 562
మొత్తం వార్డు స్థానాలు : 1620
నామినేషన్లు దాఖలు కాని వార్డు స్థానాలు : 0
ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు స్థానాలు : 490
ఎన్నికలు జరుగనున్న వార్డు స్థానాలు : 1130
అభ్యర్థులు : 3382
ఓటర్ల సంఖ్య : 3,06,795
పోలింగ్ కేంద్రాలు : 1490
ఓట్ల లెక్కింపు : మధ్యాహ్నం 2 గం. నుంచి ప్రారంభం
పీవోలు : 1490
ఓపీవోలు : 2278
సిబ్బంది తరలింపునకు రూట్లు : 38
మైక్రో అబ్జర్వర్లు : 58
జోనల్ అధికారులు : 38
వెబ్ క్యాస్టింగ్ పోలింగ్ కేంద్రాలు : 51

## 20న సర్పంచ్ గా ప్రమాణస్వీకార బాధ్యతలు చేపట్టే కార్యక్రమానికి హాజరు కావాలి

**సూర్య కామారెడ్డి / దోమకొండ**

కామారెడ్డి జిల్లాలోని దోమకొండ మండల కేంద్రమైన దోమకొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఐరనీ నరసయ్య ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ని కలసి పుష్పగుచ్చం అందజేసిన దోమకొండ సర్పంచ్ ఐరేణి నరసయ్య దోమకొండలో ఈనెల 20న సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేయుచున్న సందర్భంగా అట్టి ప్రమాణ స్వీకారానికి హాజరుకావాలని కోరుతూ మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి, రాష్ట్ర నాయకు లు ఇలియాస్ కి పుష్పగుచ్ఛం అందజేసి విన్నవించారు. దోమకొండ గడికోట వారసులు కామినేని శోభన, అనిల్ కుమార్ కి,మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు ప్రమాణ శ్రీకారోత్సవ కార్యక్రమానికి హాజరవుతామని తెలిపినట్లు ఐరేని నర్సయ్య చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, బత్తిని సిద్ధ రాములు, బుర్రి లింగం, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**సూర్య వేల్పూర్**

నేడు జరగబోయే స్థానిక ఎన్నికల నిర్వహణకు నిర్వాహనకు సర్వం సిద్ధమైనట్టు మండల అభివృద్ధి అధికారి బాల్ కిషన్ తెలిపారు.